# 12

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘిక శాస్త్రం

## (తెలుగు మీడియం)

## పార్టు - ఎ & బి

తరగతి : 7) (గరిష్ఠ మార్కులు : 80) (సమయం : 2-45 గం॥

---

మార్కులు : 60) **పార్టు - ఎ**


సూచనలు :

1. ప్రశ్నాపత్రము చదువుకోవటానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2-30 గంటలు కేటాయించబడినది.
2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.
3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.
4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.

### సెక్షన్ - 1

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. **4 x 2 = 8**

1. కాంటూరు రేఖలు అనగా నేమి?
2. చోళుల కాలంలో గల వర్తక సంఘాలను ఏమనేవారు?
3. కాకతీయ రుద్రమదేవి పాలనను ప్రశంసిస్తూ రెండు వాక్యాలు వ్రాయుము.
4. క్రింది పటమును పరిశీలించి దిగువ ప్రశ్నకు సమాధానములు ఇమ్ము.




చిత్రం-1.6 నింపూరు గ్రామం - ఎత్తు (మీటర్లలో)

ఎ) గుడి సముద్ర మట్టానికి ఎన్ని మీటర్లు ఎత్తులో ఉంది?

బి) సముద్ర మట్టానికి 50 మీ॥ ఎత్తులో ఉన్న నివాసం ఏది?

### సెక్షన్ - 2

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **5 x 4 = 20**

5. ఎత్తులను చూపే పటాల వల్ల ఉపయోగాలు ఏమిటి?

**[ Turn Over...**

6. జలచక్రం అనగా నేమి?
7. కాకతీయ రాజులు, సామంతులు వ్యవసాయాభివృద్ధి కోసం ఎన్నో చెరువులు త్రవ్వించారు. వాటి ఉపయోగాలను ప్రశంసిస్తూ వ్రాయుము.
8. క్రింది ఇచ్చిన అంశాలను ఉపయోగించి పై(PIE) గ్రాఫ్‌ను తయారుచేయుము.
ఎ) చెరువులు-87% బి) చిత్తడినేల-11% సి) నదులు-2%
9. చోళులు వ్యవసాయాభివృద్ధికి చేసే కృషిని తెల్పండి.

## సెక్షన్ - 12

**సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**
**2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.** **4 x 8 = 32**

**10. (ఎ) క్రింది పేరాను చదివి, దిగువ ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**

తుఫానులు ఎక్కువగా సంభవించే తీరప్రాంతాలలో జననష్టం, పంట నష్టం, ఆస్తి నష్టం మొ॥నవి తుఫానుల వల్ల కలిగే తక్షణ దుష్ఫలితాలు. వీటివల్ల దీర్ఘకాలంలో కూడా కలిగే నష్టాలు ఉన్నాయి. పేద ప్రజలు తమ అవసరాల నిమిత్తం గృహాల్లో నిల్వచేసుకొనే ఆహార పదార్థాలు, వస్తువులు, వాహనాలు, పడవలు, వలలు మొ॥వి నాశనమౌతాయి. చాలా కుటుంబాల వారు తమ కుటుంబ సభ్యులను కోల్పోతారు. చాలామంది ఉపాధిని కోల్పోతారు. పంటభూమికి కూడా తీవ్రనష్టం ఏర్పడుతుంది.

ప్రశ్న : తుఫాను సమయాల్లో జరిగే నష్ట నివారణకు ప్రభుత్వం చేపడుతున్న, చేపట్టవలసిన చర్యలపై వ్యాఖ్యానించుము.

(లేదా)

**(బి) క్రింది పేరాను చదివి, దిగువ ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**

పల్నాటివీరుల చరిత్రలో ముఖ్యపాత్రలైన, విభిన్న నేపథ్యం కల్గియున్న బాలచంద్రుడితో పాటు అతడికి నమ్మకమైన అనుచరుల గురించి తెలుసుకుంటాము. అందులో ఒకతను బ్రాహ్మణుడు మిగిలినవారు కమ్మరి, కంసాలి, చాకలి, కుమ్మరి, మంగలి వంటి వివిధ వృత్తులకు సంబంధించిన వారు. వీరు ఎంతో బాధ్యతగా అన్నదమ్ములుగా మెలిగేవారు. యుద్ధానికి వెళ్ళేముందు బాలచంద్రుడి తల్లి ఈ సోదరులకోసం స్వయంగా ఆహారాన్ని తయారుచేసేది. కాని వివిధ పాత్రలలో వడ్డించేది. (మట్టి,ఆకు,కంచు మొ॥ పాత్రలు) ఈ వివక్ష బాలచంద్రుడికి నచ్చలేదు. యుద్ధవీరులకు కులంతో పనిలేదని బాలచంద్రుడు అంటాడు.

ప్రశ్న:- కుల వివక్షత పై వ్యాఖ్యానించుము.

[ Contd...3

www.tlm4all.com

11. (ఎ) భూగర్భ జలాలు ఇంకిపోవడానికి గల కారణాలు వివరించి, అవి మానవ మనుగడపై ఎటువంటి పరిణామాలు చూపిస్తాయో వివరించుము.

(లేదా)

(బి) రాజుల కాలంలో పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయాలు, కోటలు నిర్మాణాలకు ఖర్చు చేయగా, ప్రస్తుత ప్రభుత్వాలు పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఏఏ కార్యక్రమాలపై వెచ్చిస్తున్నారో వివరించి వ్యాఖ్యానించుము.

12. (ఎ) క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

| పాలకుని పేరు | పాలనా కాలం | ప్రత్యేకతలు |
|---|---|---|
| రెండవ ప్రోలరాజు | క్రీ.శ.1116-1157 | కాకతీయ సామ్రాజ్య తొలి పాలకుడు. |
| రుద్రదేవుడు | క్రీ.శ.1158-1195 | రాజధాని హన్మకొండ నుండి ఓరుగల్లుకి మార్చిండి. |
| గణపతిదేవుడు | క్రీ.శ.1199-1262 | సుదీర్ఘకాలం పరిపాలన. |
| రుద్రమదేవి | క్రీ.శ.1262-1289 | ధైర్యవంతమైన మహిళా పాలకురాలు. |
| ప్రతాపరుద్రుడు | 1289-1323 | రుద్రమదేవి మనమడు. |

ప్రశ్నలు :

1) కాకతీయ వంశంలో ధీరమహిళా పాలకురాలు ఎవరు?
2) ఓరుగల్లు పట్టణం యొక్క ప్రస్తుత పేరు ఏమిటి?
3) అత్యధిక కాలం పాలించిన కాకతీయ రాజు ఎవరు?
4) కాకతీయ రాజులలో చివరి పాలకుడు ఎవరు?

(లేదా)

(బి) క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

| క్ర.సంఖ్య | నదిపేరు | జన్మస్థలం | కలిసే సముద్రం |
|---|---|---|---|
| 1 | గోదావరి | నాసిక్‌త్రయంబక్ | బంగాళాఖాతం |
| 2 | కృష్ణా | మహాబలేశ్వరం | బంగాళాఖాతం |
| 3 | పెన్నా | నందిదుర్గ కొండలు | బంగాళాఖాతం |
| 4 | నర్మద | అమరకంటక్ | అరేబియా |
| 5 | తపది | ముల్టాయ్ | అరేబియా |

20

[ Turn Ov..

www.tirupatiexams.com

క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

1) దక్షిణ భారతదేశంలో అతి పెద్ద నది ఏది?

2) పశ్చిమం వైపునకు ప్రవహిస్తున్న నదులు ఏవి?

3) బంగాళాఖాతంలో కలుస్తున్న నదులు ఏవి?

4) ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించని నదులు ఏవి?

13.(ఎ) మీకివ్వబడిన ఆంధ్రప్రదేశ్ పటములో ఈ క్రింది వానిని గుర్తించుము.

ఎ) ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద నది

బి) ఈ సంవత్సరంలో పుష్కరాలు జరుపుకున్న నది

సి) ఆంధ్రప్రదేశ్ తూర్పు సరిహద్దు

డి) ఆంధ్రప్రదేశ్‌లో వర్షాభావ పరిస్థితులు సంభవించుప్రాంతం

(లేదా)

(బి) మీకివ్వబడిన ఆంధ్రప్రదేశ్ పటములో ఈ క్రింది వానిని గుర్తించుము.

ఎ) విజయవాడ

బి) విశాఖపట్టణం

సి) కాకినాడ

డి) ఆంధ్రప్రదేశ్‌లో పెద్దజిల్లా(విస్తీర్ణంలో)

www.tlm4all.com

Regd. No. :      **12-A**      Marks :

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘిక శాస్త్రం

### (తెలుగు మీడియం)

### పార్టు - బి

తరగతి : 7)      (మార్కులు : 20)      (సమయం : 30 ని॥

| సామర్థ్యాలు | వి.అ | ఇ.చ.వ్యా | స.నై | స.అ.ప్ర | ప.నై | ప్ర.సు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్ననెం. | 1,2,5,6,9 Part-B 14-29, | 10 | 8,12 | 11 | 4,13 Part-B 30 &31, | 3,7 Part-B 32 &33 | 33 |
| కేటాయించిన మార్కులు | 32 | 8 | 12 | 8 | 12 | 8 | 80 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

సూచనలు : ఎ) క్రింది ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి, దానిని సూచించు అక్షరమును బ్రాకెట్టు నందు రాయండి.

బి) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

సి) కొట్టివేతలు, దిద్దడం పరిగణనలోనికి తీసుకోబడవు.      20 x 1 = 20

14. వర్షపాతాన్ని కొలిచే పరికరాన్ని .......... అంటారు. ( )

ఎ) పీడనమాపకము      బి) వర్షమాపకము

సి) స్క్రూగేజ్      డి) లాక్టోమీటరు

15. ఈ క్రింది వానిలో అధిక వర్షపాతము కురిసే ప్రాంతం ........... ( )

ఎ) దక్కన్ పీఠభూమి      బి) భారతదేశ వాయువ్య ప్రాంతం

సి) పశ్చిమ కనుమలు      డి) తూర్పు కనుమలు

16. మత్స్యకార గ్రామమైన బావనపాడులో మత్స్యకారులు కులపెద్దను .......... అంటారు. ( )

ఎ) పట్లా      బి) సర్పంచ్      సి) ఫిల్లాస్      డి) కార్యదర్శి

[ Turn Over...

www.tlm4all.com

17. ఖనిజ లవణాలు చాలా తక్కువ మోతాదులో ఉన్న నీరు త్రాగితే .......... వ్యాధులు వస్తాయి. ( )

ఎ) ఎముకలు సంబంధిత బి) కాలేయ సంబంధిత

సి) గుండె సంబంధిత డి) వినికిడి సంబంధిత

18. రాష్ట్ర కూటులలో ముఖ్యుడు .......... ( )

ఎ) మొదటి రాజేంద్రుడు బి) రెండవ పులకేశి

సి) గణపతిదేవుడు డి) దంతి దుర్గుడు

19. చోళుల కాలంలో రైతులు స్థిర నివాసాలను .......... అంటారు. ( )

ఎ) నాడులు బి) నగరం సి) ఉర్ డి) వాడ

20. నాయంకర విధానంను ప్రవేశపెట్టిన కాకతీయ రాజు .......... ( )

ఎ) గణపతిదేవుడు బి) రెండవ ప్రోలరాజు

సి) రుద్రదేవుడు డి) ప్రతాపరుద్రుడు

21. కాకతీయ సామ్రాజ్యం పతనమైన సంవత్సరం .......... ( )

ఎ) క్రీ.శ.1526 బి) క్రీ.శ.1453

సి) క్రీ.శ.1323 డి) క్రీ.పూ.1323

22. భారతదేశంలో అరేబియా సముద్రం నుండి వీచే పవనాలు .......... ( )

ఎ) నైఋతి ఋతుపవనాలు బి) ఈశాన్య ఋతుపవనాలు

సి) చక్రవాతములు డి) వ్యాపార పవనాలు

23. నీరు ఆవిరిగా మారడాన్ని .......... అంటారు. ( )

ఎ) ద్రవీభవనం బి) ఘనీభవనం సి) బాష్పీభవనం డి) ఉత్పతనం

24. సహారా ఎడారి గల ఖండం ( )

ఎ) ఆసియా బి) ఆఫ్రికా సి) ఐరోపా డి) ఆస్ట్రేలియా

25. భూమి ఉపరితలంలో నీరు ఆవరించి ఉన్న శాతం .......... ( )

ఎ) 29% బి) 75% సి) 80% డి) 71%

[ Contd...3

www.tlm4all.com


26. సముద్ర నీటిమట్టం ప్రతిదినం లయబద్ధంగా పెరగడాన్ని ........ అంటారు. ( )
ఎ) తరంగాలు బి) ప్రవాహాలు
సి) కెరటాలు డి) పోటు, పాటులు

27. 'పల్నాటి వీరచరిత్ర' అన్న గ్రంథాన్ని రచించిన వారు .......... ( )
ఎ) నన్నయ బి) పోతన సి) శ్రీనాథుడు డి) బాణుడు

28. కాకతీయ రాజ్యాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు .......... ( )
ఎ) పాహియాన్ బి) డోమింగో ఫేయిజ్
సి) వాస్కోడిగామా డి) మార్కోపోలో

29. చోళుల రాజధాని .......... ( )
ఎ) కాంచీపురం బి) మహాబలిపురం
సి) తంజావూరు డి) అమరావతి

ఈ క్రింది పటమును పరిశీలించి దిగువ 30, 31వ ప్రశ్నలకు సమాధానములు ఇమ్ము



www.tlm4all.com

30. భారతదేశంలో నైబుతి బుతుపవనాలు మొదటగా ........... రాష్ట్రంలో ప్రవేశిస్తాయి. ( )

ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్ సి) మహారాష్ట్ర డి) కేరళ

31. ఈశాన్య భారతదేశంలో గల రాష్ట్రం ........... ( )

ఎ) ఒడిస్సీ బి) జార్ఖండ్ సి) మిజోరాం డి) చత్తీస్‌ఘడ్

32. గంగైకొండ చోళపురంలో పెద్ద దేవాలయంను నిర్మించి ప్రశంసించదగ్గ చోళరాజు ........... ( )

ఎ) రాజరాజు-1 బి) రాజేంద్ర చోళుడు

సి) రెండవ పులకేశి డి) అశోకుడు

33. కాకతీయుల కాలం నాటి శాసనాలలో 'రుద్రదేవ మహారాజు'గా కీర్తించబడిన వారు ( )

ఎ) గణపతిదేవుడు బి) రుద్రదేవుడు

సి) ప్రతాపరుద్రుడు డి) రుద్రమదేవి

www.tlm4all.com